# తప్పు చేస్తే ముప్పు తప్పదు



న్యాయపతి బాలకృష్ణారావు

(గత సంచిక తరువాయి)

**9 గంటలకు చదవటం ప్రారంభిస్తే 90 పేజీలు చదవటానికి కనీసం 2 గంటలు పట్టి వుండాలి. ఈ లెక్క ప్రకారం ఆమె రాత్రి ఇంచు మించు 11.00 లేక 11.30 వరకూ జీవించే ఉండాలి అని భావించాడు. కానీ రాత్రి 11.00 గంటలకు ముందే ఈమె ప్రాణం పోయి వుండాలని డాక్టర్ అభిప్రాయ పడ్డాడు. ఇదెలా సాధ్యం? శ్రీనివాసన్‌కు ఏమీ అంతుపట్టలేదు.**

"మీ భార్యకు ఏమైనా అలవాట్లున్నాయా? మీ పెళ్ళయి ఎన్నాళ్ళయింది? మీకు గానీ ఆమెకుగానీ ఎవరైనా శత్రువులున్నారా?" మొదలైన ప్రశ్నలు వేశాడు శ్రీనివాసన్.

"మా పెళ్ళయి ఏడాది దాటింది. మాకు శత్రు వులు ఎవరుంటారండీ. నాకు తెలిసినంత వరకూ ఎవరూ లేరు. నా భార్య చాలా మంచిది. నాకు అనుకూలంగా ఉంటుంది. ఇక ఆమె అలవాట్లా! ఆమెకు డిటెక్టివ్ నవలలంటే తగని పిచ్చి. కొమ్మూరి, టెంపోరావ్ వంటి రచయితల నవలలు ఎన్నో కొని చదువుతుంటుంది. ప్రతిరోజు పడుకోబోయే ముందు ఆమెకు డైరీ వ్రాసే అలవాటుంది. ఆ రోజు సంఘటనలన్నీ చిన్నవైనాసరే డైరీలో రాసు కుంటుంది" అని జవాబు చెప్పాడు సూర్య నారాయణ.

ఇనస్పెక్టర్ ఆ డైరీని తీసుకుని పరీక్షించాడు. ఏవో విషయాలు నిన్నటి తారీఖుతో రాసి ఉన్నాయి.

"రాత్రి 11 గంటల 15 నిముషాలైంది. ఈయన రెండో ఆట సినిమాకు వెళ్ళారు. ఇవాళ కొన్న కొత్త నవలలో 91 పేజీలు పూర్తి చేశాను. నిద్ర వస్తోంది" అంతవరకే రాసి వుంది. ఆ తరువాత ఏవో గీతలు మాత్రమే.

"అయితే ఆమె రాత్రి పదకొండుంపావు వరకూ జీవించే ఉందన్నమాట" అన్నాడు ఇన్‌స్పెక్టరు.

సూర్యనారాయణ వెంటనే ఏమీ మాట్లాడలేదు. కొంతసేపు ఆగి ఇన్‌స్పెక్టర్ రెండు చేతులూ పట్టుకొని "ఇక్‌స్పెక్టర్‌గారూ! నా లలితను పొట్టను పెట్టుకున్న ఆ దుర్మార్గుడిని వేగంగా పట్టుకోండి. ఈ హత్య ఎలా జరిగిందో, ఎందుకు జరిగిందో నాకేమీ అర్థం కావటం లేదు" అని గద్గద స్వరంతో అన్నాడు.

"బహుశా దొంగతనానికో లేక ఒంటరిగా ఉందని లలితపై అత్యాచారం జరపటానికో ఎవడో వచ్చి ప్రయత్నించి ఉంటాడు. ఆమె ప్రతిఘటించే సరికి గొంతు పిసికి చంపి ఉండవచ్చు. మేము పరిశోధించి కేసు వేగం తేలుస్తాము. మీరు ధైర్యంగా ఉండండి. దిగులు పెట్టుకోవద్దు" అని చెప్పి ఇన్‌స్పెక్టర్ పక్కింటికి వెళ్ళి లలిత స్నేహితురాలు పంకజాన్ని కొన్ని ప్రశ్నలు వేశాడు.

"లలిత చాలా మంచిదండీ! స్నేహపాత్రురాలు, బోళా మనిషి" అని చెప్పింది పంకజం.

"ఆ దంపతుల మధ్య మనస్పర్థలు ఏమైనా ఉన్నాయా?" అని అడగ్గా –

"నాకు తెలిసినంతవరకూ ఏమీ లేవండీ" అని జవాబిచ్చింది.

అక్కడ నుంచి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసన్ జీపులో బయలుదేరి శేఖరం ఇంటికి వెళ్ళి అతన్ని విచారించాడు. శేఖరం అప్పుడే ఆఫీసుకు బయలుదేరుతున్నవాడల్లా పోలీసుల్ని చూడగానే ఆగిపోయాడు. విషయం విని నిర్ఘాంతపోయాడు.

"వాట్! సూర్యం భార్య హత్య చేయబడిందా?" అని నిర్ఘాంతపోయాడు.

"నిన్న రాత్రి సూర్యనారాయణ మీ ఇంటికి ఎన్ని గంటలకు వచ్చాడు? ఏం జరిగిందో మీకు తెలిసినవి చెప్పండి" అని ఇన్‌స్పెక్టర్ అడగ్గా –

"నిన్న రాత్రి సుమారు 9.20 గంటలకు మా ఇంటికి వచ్చాడు. ఇద్దరం కలిసి నా స్కూటర్ మీదే




## పాయలు
### (నానీలు)

రచన : కె.జె. రమేష్

వెల : రూ. 30/-

**పుటలు :** 16 + 36

**ప్రతులకు :** విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 4.1.43, బ్యాంక్ స్ట్రీట్, విజ్ఞాన-భవన్, హైదరాబాద్ - 3.

వచనమైనా, పద్యమైనా, కవితయైనా, హైకూలైనా నానీలైనా రచన ఏ రూపంలో నున్నా అవి సాధారణ పాఠకుడికి అందుబాటులో వుంటూ అర్థమయ్యేలా వుండాలి. నానీలూ వచన కవితకు చెందినవే. తక్కువ పదాలలో ఎక్కువ అర్థాన్నిచ్చే ఈ పద్ధతి ఆహ్వానించదగినదే.

ఇందు రచయిత తను దర్శించిన, ఎదుర్కొన్న వేదనలు రోదనలు అనుభవాలు క్రోడీకరించి మన ముందుంచారు. 36 పుటల ఈ పుస్తకంలోని 108 నానీలు మనకు తారసిల్లే నిత్యసత్యాలు.




పనికిరాని బంధువు, దాహం తీర్చని సింధువు, ఎండిన చెరువు ఒక్కటే (పు 2), చెట్టుకు ఎంత త్యాగ గుణమో! రాయితో కొట్టినా ఫలాలే ఇస్తుంది (పు 3), తుడుచుకోడానికే కాదు, దుఃఖాన్ని ఒత్తుకోడానికీ చేతిరుమాలు (పు 5), అమ్మాయి నవ్విందా ఉబ్బిపోకు, ఇంతకీ ఎటువైపు చూస్తుందో? (పు 7), అశ్రువులు అందరివీ, దుఃఖాశ్రువులు మాత్రం కొందరివేలే (పు 8), రాజకీయ నాయకుడి శవయాత్ర, ఆ ఫోటోలో అందరూ వుండాలే (పు 11), ఉత్పలమా చంపకమా, ఏ మాలయితేనేం భాషకు మకరందం ముఖ్యం. (పు 14), మృత్యువంటే భయమెందుకు, మంచి మనిషిగా బతుకు ముందు (పు 20), చెప్పులో మేకులూ చేసిన తప్పులూ గురి చూసి గుచ్చుకుంటాయి మరి (పు 22), నమస్కారం పెడుతున్నావా సంస్కారం వుందో లేదో గమనించు (పు 25), ప్యాషన్, ఫాక్షన్ రెండు రెండే అంగాల్ని చూపడం, అంగాల్ని వేరు చేయడం (పు 30), సాగరంలో తథాగతుడు మునిగినా నిల్చున్నా ఆరాధ్యనీయుడే (పు 33), రోదనా రోజూ వుండేదేలే, ఇవాళ నీది, రేపు ఇంకొకరిది (పు 36).

ఇలా వినుకొండ గుండెల్లోంచి వినువీధికి ఎదిగిన ఈ రచన ఓ చక్కటి ప్రయోగం, చదువరులకు ఉపయోగం.

**- గుడిమెట్ల చెన్నయ్య**

సినిమాకు వెళ్ళి సినిమా చూసి సుమారు 12.30 గంటలకు ఇంటికి వచ్చాము. రాత్రి ఇక్కడే పడుకొని ఉదయం 6 గంటలకే లేచి వెళ్ళిపోయాడు" అని చెప్పాడు శేఖరం.

"సినిమా జరుగుతుండగాగానీ, ఇంటర్‌వెల్‌లో గానీ అతను బయటకు వెళ్ళాడా?"

"లేదు ఇంటర్‌వెల్‌లో ఇద్దరం కలిసే కేంటీన్‌లో టీ తాగి మళ్ళీ లోపలకు వచ్చాము".

"మీ స్నేహితుడి గురించిగానీ, అతని భార్య గురించి గానీ ఇంకేమైనా చెప్పగలరా?"

"ఏం చెప్పగలనండీ! అతను హైస్కూల్లో నా క్లాస్‌మేట్. ఇద్దరం ఒకే బెంచీలో కూర్చునేవాళ్ళం. అప్పటి నుంచి స్నేహితులమే. నిన్న రాత్రి వచ్చినప్పుడు అతను చాలా దిగాలుగా కనిపించాడు. ఇటీవల అతను బాగా అప్పుల్లో మునిగివున్నాడనీ, ఆర్థిక లావాదేవీలతో ఇబ్బంది పడుతున్నాడనీ విన్నాను. అంతకు మించిగానీ, అతని భార్య గురించి గానీ, నాకేమీ తెలియదు" అని చెప్పాడు శేఖరం.

"సరే"నని ఇన్‌స్పెక్టర్ తిరిగి సూర్యనారాయణ ఇంటికి వెళ్ళి ఇంట్లో అన్ని గదులూ పరీక్షించాడు. అక్కడ దొరికిన రెండు మూడు కాగితాలను, డిటెక్టివ్ పుస్తకాన్ని, ఆ డైరీని తీసుకున్నాడు. అతని ద్వారా అతని మామగారి ఎడ్రస్సు తెలుసుకొని వెంటనే టెలిగ్రాం ఇచ్చాడు. నెల్లూరులో వుండే అతని మామగారు విషయం తెలియగానే రెక్కలు కట్టుకొచ్చి మద్రాసులో వాలాడు. ఇన్‌స్పెక్టర్‌ను కలుసుకొని భోరున విలపించాడు. అతని ద్వారా ఇన్‌స్పెక్టర్ మరికొన్ని విషయాలు తెలుసుకున్నాడు.

❋ ❋ ❋

పోలీసు స్టేషన్‌లో తన కుర్చీలో కూర్చుని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసన్ ఆలోచిస్తున్నాడు. ఈ కేసు అతనికేమీ అంతుపట్టడం లేదు. పోస్టుమార్టమ్ రిపోర్టు వచ్చింది. ఆ రిపోర్టు ప్రకారం రాత్రి 9.30, 10.00 గంటల మధ్య లలిత ప్రాణం పోయి ఉండాలని తేలింది. గొంతు పిసకటం వలన ఊపిరాడకనో. లేక భయంవల్లో ప్రాణం పోయి వుండాలి. కానీ రాత్రి పడకొండుంపావు వరకూ ఆమె జీవించే ఉందనీ, ఆమె చదివిన డిటెక్టివ్ నవల వలనా, రాసిన డైరీ వలనా తేలుతోంది. అనుమానం సూర్యనారాయణ మీదకు వెళ్ళినా, అతనికి రాత్రి 9.20 నుంచి ఆ రాత్రల్లా ఖచ్చితమైన ఎలిబీ ఉంది. అతను ఈ హత్య చేశాడనటానికి సాక్ష్యం లేదు. కారణం కూడా అంతగా తెలియదు. "ఎలా ఈ కేసు ఛేదించడం" అని ఆలోచిస్తుంటే, శ్రీనివాసన్‌కు, తన స్నేహితుడూ, తనకు ఎన్నో కేసులలో సలహాలిచ్చి, సహాయపడిన ప్రయివేటు డిటెక్టివ్ సి.ఎస్.రావు జ్ఞాపకానికి వచ్చాడు.

"ఎస్! అతన్ని సంప్రదిస్తే ఈ కేసు సులభంగా పరిష్కారం అవుతుంది" అనుకొని వెంటనే కుర్చీ లోంచి కాగితాలన్నీ పట్టుకొని లేచాడు.


❋ ❋ ❋

మద్రాసు త్యాగరాయనగర్‌లో, 110 హబీబుల్లా రోడ్‌లోని ఇల్లు అది. ఇంటి ముందు "సి.ఎస్.రావు, ప్రయివేట్ డిటెక్టివ్" అన్న బోర్డు ఇంగ్లీషులో ఉంది. డిటెక్టివ్ సి.ఎస్.రావు కన్సల్టింగు రూమ్‌లో అతనికి ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నాడు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసన్. జరిగిన విషయాలూ, తను తెలుసుకున్నవీ అతనికి అన్నీ వివరంగా చెప్పాడు.

సి.ఎస్.రావుకు సుమారు ఏభై ఏళ్ళు వుంటాయి. సన్నగా, కాస్త పొడుగ్గా ఉంటాడు. తెలివైన ముఖం. చాలా చురుకైన కళ్ళు. రెండు చేతులకీ ఆరేసి వేళ్ళున్నాయి. నేర పరిశోధనలో అపారమైన అనుభవం, మేధాశక్తి ఉన్నాయి.

డిటెక్టివ్ రావ్ - ఇన్‌స్పెక్టర్ చెప్పినవన్నీ సావధానంగా విన్నాడు. ఆ డైరీని, డిటెక్టివ్ నవలనూ జాగ్రత్తగా పరిశీలించాడు. శ్రీనివాసన్ ఇచ్చిన కాగితాలను పరిశీలించి, సూర్యనారాయణ మామగారు చెప్పిన విషయాలను మననం చేసుకున్నాడు.

లలిత చదివిన డిటెక్టివ్ నవల పేజీలు తిప్పుతుంటే ఎనిమిది, తొమ్మిది పేజీల తరువాత కొన్ని పేజీలను చూడగానే అతని ముఖంలో చిరునవ్వు వెలిగింది. డైరీలోని దస్తూరీని జాగ్రత్తగా





**మే 30** ఆదివారం సాయంత్రం శ్రీ వెంకట కృష్ణసాయి లలిత కళాక్షేత్రం ఆధ్వర్యంలో రాజమండ్రి లోని నేదునూరి గంగాధరం, గ్రంథాలయం హాల్‌లో జరిగిన 'వేసవి విడిది' అవార్డుల ఫంక్షన్‌లో ఆల్‌రౌండ్ అవార్డును చి॥ జి. అర్చనకు అందజేస్తున్న కార్టూనిస్ట్ శేఖర్, ప్రియదత్త డిప్యూటీ ఎడిటర్ శ్రీ నారాయణ జె., శ్రీ కవికోడూరి శ్రీధర్, గోదావరి ఎక్స్‌ప్రెస్ పత్రిక గౌరవ సంపాదకులు శ్రీ పి.బి. వీరాచార్యులు, శ్రీ ఎ.కృష్ణశర్మ, సరస్వతీ పీఠం వ్యవస్థాపకులు శ్రీ గోవర్ధన రంగప్రసాద్ తదితరులు.

పరిశీలించగానే అతని అనుమానం నిజమైంది. ఏదో ఆలోచించి చటుక్కున ఫోన్ తీసి మౌంట్ రోడ్‌లోని ఎల్.ఐ.సి. ఆఫీసు బ్రాంచి మేనేజర్‌తో మాట్లాడి తనకు కొన్ని వివరాలు కావాలని అడిగాడు.

"మీరు కోరిన వివరాలు ఒక అరగంటలో మీకు పంపిస్తాం" అని మేనేజర్ చెప్పాడు.

డిటెక్టివ్ రావ్ సిగరెట్ వెలిగించి "మిస్టర్ శ్రీనివాసన్ ఇది చాలా సింపుల్ కేసు. సూర్యనారాయణే తన భార్యను హత్య చేశాడు. సందేహం లేదు. చాలా పకడ్బందీగా ప్లాన్ చేశాడు. ఆనాటి రాత్రి 9 గంటలు దాటిన తరువాత 9-15 లోపు తన భార్యను గొంతు పిసికి చంపాడు. నేరం తన మీదకు రాకుండా నిరూపించుకోవటానికి ఎన్నో తంటాలు పడ్డాడు. లలిత చదువుతున్న ఈ పుస్తకాన్ని చూడండి. 90,91 పేజీల మధ్య ఒక మడత పెట్టబడి ఉంది. అంటే లలిత 90 పేజీల వరకు పుస్తకం చదివిందని, మనం భ్రమపడాలని, ఆ టైముకి అంటే రాత్రి 11.00 గంటలకు తను సినీమాహాల్లో ఉన్నట్టు సాక్ష్యం ఉంటుందని ప్లాను వేశాడు. కానీ హంతకుడు ఎంత జాగ్రత్తగా ప్లాను వేసుకున్నా, ఎక్కడో ఏదో ఒక చిన్న పొరపాటు చేస్తాడు. సూర్యనారాయణ కూడా అటువంటి పొరపాటే చేశాడు. భార్యను చంపిన గాభరాలో 91వ పేజీ దగ్గర మడతపెట్టి పప్పులో కాలేశాడు" డిటెక్టివ్ రావ్ చెబుతుంటే శ్రీనివాసన్ ఆసక్తిగా వింటున్నాడు.

"ఈ నవల చూడండి. ఇది కొత్తగా ప్రింటయి వచ్చిన పుస్తకం. అందువలన అక్కడక్కడా ఒక పేజీకి ఇంకో పేజీ అతుక్కుని వున్నాయి. మొదటి 9 పేజీలూ సరిగ్గానే చింపబడి వున్నాయి. కానీ, ఆ తరువాత మధ్య మధ్యలో చాలా పేజీలు అతుక్కునే ఉన్నాయి. చింపబడి లేవు. నిజంగా లలిత 91 పేజీల వరకూ చదివే ఉంటే, ఆ ముందు అతుక్కుని వున్న పేజీలు కూడా చింపబడే వుండేవి. కొత్తగా ప్రింటైన పుస్తకాలలో అప్పుడప్పుడు పేజీలు కొన్ని అతుక్కుని వున్నాయన్న విషయం, హంతకుడు తొందరలో, గాభరాలో గమనించలేకపోయాడు. ఇక ఈ డైరీలోని దస్తూరీని జాగ్రత్తగా గమనించండి. "రాత్రి 11 గంటల 15 నిముషాలైంది"....." ఈ దస్తూరీ లలితది కాదు. లలిత దస్తూరీని అనుసరించి రాయటానికి, హంతకుడు చాలా శ్రమపడ్డాడని ఈ రెండు మూడు కాగితాలే చెబుతున్నాయి. చాలా కష్టపడి లలిత దస్తూరీలాగ ముందు కాగితాల మీద రాసుకుని తర్వాత డైరీలో రాశాడు. ఈ రెండు పెద్ద పొరపాట్లు చాలు, సూర్యనారాయణ హంతకుడని నిరూపించటానికి. ఈ హత్యకు కారణం కూడా చెబుతాను" అని డిటెక్టివ్ రావ్ అంటూండగా ఎల్.ఐ.సి. నుంచి ఒక వ్యక్తి వచ్చి "మేనేజరుగారు మికివ్వమన్నారు" అని ఒక కవరు ఇచ్చి వెళ్ళిపోయాడు. రావు ఆ కవరులోని కాగితాలను చదివి మందహాసం చేశాడు.

"ఇదిగో ఇన్‌స్పెక్టర్! ఇదీ ఈ హత్యకు కారణం" అని ఆ కాగితాలను ఇచ్చి మళ్ళీ ఇలా చెప్పాడు.

"లలిత జీవితం 2 లక్షల రూపాయిలకు ఇన్సూర్ చేయబడి వుంది. పెళ్ళికి ముందే, ఆమె తండ్రి ఈ ఇన్స్యూరెన్స్ పాలసీ చేయించిన, పెళ్ళి తరువాత, లలిత చనిపోతే ఆ డబ్బు భర్తకు వచ్చేలా నామినేషన్ వేయించాడు. లలిత చనిపోతే సూర్యనారాయణకు 2 లక్షల రూపాయలు వస్తాయి. అతను అప్పులపాలయ్యాడు. ఇల్లు తాకట్టులో ఉండి, వేలానికి సిద్ధంగా ఉంది. లలిత చనిపోతే, వచ్చే డబ్బుతో, అప్పులు తీర్చి, ఇల్లు తాకట్టు విడిపించుకుని, మిగతా డబ్బుతో సుఖంగా బ్రతకాలనుకున్నాడు పాపం. అతను ఎప్పుడూ లలితను ప్రేమించలేదు. వ్యసనాలకు బానిసై తన జీవితాన్నే నాశనం చేసుకున్నాడు," అని డిటెక్టివ్ రావ్ చెప్పగానే ఇన్‌స్పెక్టర్ లేచి "అయితే వెంటనే సూర్యనారాయణను అరెస్ట్ చేస్తాను. కానీ ఒక చిన్న సందేహం సార్! సూర్యనారాయణ ఆ రాత్రి సుమారు 9 గంటలప్పుడు భార్య గొంతు పిసికి, పుస్తకంలోని పేజీలు మడతపెట్టి, డైరీ రాసి హడావుడిగా బయటకు వెళ్ళిపోయాడు కదా! 9.30 గంటలకు లలిత ప్రాణం పోయుండాలని పోస్టుమార్టమ్ రిపోర్టులో ఉంది. మరి" అని అంటుండగా –


"ఆ సందేహమేమీ వద్దు. గొంతు పిసికిన వెంటనే ప్రాణం పోదు. ఊపిరాడక కొంతసేపు గిలగిలా కొట్టుకునో, లేదా షాక్ వల్లనో ఆ తరువాత కొంతసేపటికి ప్రాణం పోయుంటుంది. వేలి ముద్రలు పరిశీలించండి. బహుశా 'గ్లవ్స్' వాడి వుండవచ్చు." అని రావ్ చెప్పగానే ఇన్‌స్పెక్టర్ డిటెక్టివ్ దగ్గర శలవు పుచ్చుకుని లేచాడు.

❋ ❋ ❋

ఆ సాయంత్రమే ఇన్‌స్పెక్టర్ మళ్ళీ వచ్చి డిటెక్టివ్ రావ్‌ను కలిసి "మెనీ థాంక్స్ సార్! నా కేసుని మరోసారి పరిశోధించి పెట్టారు. ఇప్పుడే సూర్యనారాయణను అరెస్ట్ చేశాం. పాపం ఉరిశిక్ష పడుతుందని భయపడ్డాడో ఏమో తానే ఈ హత్య చేసినట్టు ఒప్పుకుని స్టేట్‌మెంటు మీద సంతకం పెట్టి ఇచ్చాడు. ఇక ఛార్జిషీటు ఫైలు చెయ్యడమే" అని చెప్పగానే,

"మై డియర్ శ్రీనివాసన్! హంతకులు ఎంత తెలివైనవారైనా, ఎంత ప్లాను వేసినా ఎక్కడో, ఏదో ఒక విషయంలో పొరపాట్లు చేస్తారు. అ పొరపాట్లే న్యాయానికి శ్రీరామరక్ష. ఎంతటివారైనా సరే తప్పు చేస్తే ముప్పు తప్పదు" అని ముగించాడు డిటెక్టివ్ సి.ఎస్.రావ్. ❋

## స్త్రీ



**ఆమె ఓ దేవత**
**ఆమె ఓ నదీ ప్రవాహిక కణం**
**గుండెల్లో నీరు రాలని జలపాతపు**
**కన్నీరు నింపుకొని**
**ఆశా పిపాసల మధ్య**
**మధురమైన**
**అనుభూతుల్ని రగిలించే**
**మోహన రవళి**
**మృదు మధురంగా సృష్టించే**
**జీవనధార**
**కన్నుల్లో**
**కనుపాపల్లో నిల్చుండిపోయే**
**మధుర పిపాసిని**

– డి. చందువంశీ